(పెద్ద కథ)

# చిలకా గోరింక

- ఎన్. రాజేశ్వరి



పేరు చూడగానే, కొత్తగా పెళ్ళైన నవ జంట అనిగానీ, లేదా పాతిక దాటిన యువజంట, ఆధునికపు అందమైన జంట అనిగానీ ఊహించుకుంటే పొరబాటే. వీరు పైవారిలో ఏ కోవకి చెందని "బాధ్యత లన్నీ తీరి, అన్నివిధాల జీవితాన్ని, కాచి, ఒడబోసి, అలసి సొలసి, ఆరుపదులు దాటిన విశ్రాంతి, వృద్ధ జంట" ఆశ్చర్యంగా వుంది కదూ? 'వీరికీపేరేమిటా? అని. భలేవారే, వయస్సేదైనా భార్యాభర్తల జంట 'చిలకా గోరింకే కదండీ'. అయితే అసలు వారి సంగతేమిటో చూద్దాం.. పదండి ముందుకు...

సాయంత్రం ఆరుగంటలు దాటి కాస్త చల్లగా వుంది. అందుకే భార్యాభర్తలిద్దరు, బాల్కనీలో ఎదురెదురుగా కుర్చీలు వేసుకుని కూర్చున్నారు. అది దినచర్య... వారికి.

"ఇప్పుడు మనకి, ఆరు గంటలైందికదా, అంటే వాళ్ళకి, ఏడున్నర ఎనిమిది కావస్తుంది. 'మెయిల్'.. ఏమైనా వుందేమో చూడ రాదూ?" అంది శాంతమ్మ భర్తనుద్దేశించి.

"చూద్దాంలే. వుండే వుంటుంది. చదవటానికే భయం. ఆ మెయిలు ఓపెన్ చేస్తుంటేనే నాకు గుండెల్లో దడ. ఏముంది? ఉరుములు, మెరుపులు" నీరసంగా అన్నాడు వర్మ.

"మన ఫేసుకి మెరుపులు కూడానా? ఉరుములు, వడగళ్ళు అంటే బావుంటుంది. ఫ్! ఏమిటో, నాలుగు పదులు పైబడుతున్నా, కాళ్ళు పొడుగయ్యాయిగానీ, మెదడు ఎదగలేదు. అన్ని విషయాల్లో వున్న తెలివితేటలు, మనకాడికొచ్చేసరికి, ఏ "యాసిడ్"లో కలిసిపోతాయో? మంచి అవగాహన, ఆలోచనా శక్తి, ఇంకా పూర్తిగా రాలేదు మన పిల్లలకి. నిశ్చలతత్వం పోయింది. ఏం చేస్తాం?" నిట్టూర్చింది శాంతమ్మ. "నీ మొహం తెలియక కాదు. అంతా తెలుసు. వచ్చి, నాలుగేసి నెలలు వుండి వెడుతున్నారుగా ఆ మాత్రం అర్థం కాదా? అదంతా, అమ్మల ప్రభావం. రాత్రంతా పక్కలో చేరి, ఏం "కీ"లు ఇస్తారో? ఏ ఛానల్ నడుస్తుందో? ఇంకేం నూరిపోస్తారో? ఆ ప్రభావం, లేవగానే, మనకి 'మెయిలు' రూపంలో వెలువడుతుంది. ఆమాత్రం గ్రహించలేవూ? నీ కోడళ్ళ సంగతి నాకంటే నీకే బాగా తెల్సుగా....!" కాస్త విసుగ్గా విదలింపుగా అంటూ లేచి బెడ్‌రూమ్‌లో పక్కనే వున్న 'ల్యాప్...టాప్'... ముందు కూర్చున్నాడు... ఓపెన్‌చేసి పిల్లలిద్దరు కలసి, ఇచ్చిన ఇ-మెయిలు

చదివి వినిపించాడు. ఏముంది ఉస్సురని, నిట్టూర్చా రిద్దరు. వున్న మనశ్శాంతి పోయింది. ఇది సాధారణంగా వారంలో ఆరురోజులు అలవాటై పోయింది.

"విన్నావుగా ఇదే వరస" మనం వెర్రివాళ్ళమా? చదువుకోని వాళ్ళమా? తెలివి తక్కువ వాళ్ళమా? ఎందుకు? ఎందుకు చెప్పు? ఆ 'మెయిల్' అలా రాస్తారు. వాళ్ళ ధోరణి నాకేం అర్థం కావటంలేదు. అంటూ వచ్చి భార్యకెదురుగా కుర్చీ జరుపుకున్నాడు వర్మ.

"ప్చ్! ఏమిటోమరి? ఎంత పెళ్ళాం చెప్తే మాత్రం? వినడానికి, వీళ్ళకి బుద్ధుండాలిగా? మొన్న పెద్దవాడు, నాలుగు నెలలువుండి, ఏది ఏమిటో అన్నీ చూసి, చక్కగా మనతో గడిపి ఆనందంగా హాయిగా వుందని అన్నీ చక్కబెట్టి వెళ్ళాడుగా? ఈ సారి సెలవులకి, చిన్నవాణ్ణి కోడళ్ళిద్దర్నీ, మనవలిద్దర్నీ పంపుతానన్నాడు. మరి అన్నీ చూసి, వెళ్ళినా ఘడియకోమాట మాట్లాడితే ఎలా? అక్కడ చిన్నవాడిది గానీ, చిన్న కోడలి మాటగానీ ఏమి చెల్లదు. అంతా పెద్దకోడలు, అదే రాణిగారు, ఎలా చెబితే అలా అందరూ నడుచుకుంటారనుకుంటాను.

పాపం ! చిన్నాడి పెళ్ళాం కూడా మనలాగే పెద్దవాడికీ, వాడి పెళ్ళాం రాణిగారికీ దాసోహం చేస్తున్నట్టున్నారు. ఏదో ఆడ రాజకీయం నడుస్తోంది అక్కడ. అందుకే ఫోన్‌చేసినా అరుపులు, తిట్లు తప్ప, మరోమాట వుండదు. హు... పోనిద్దురు. మనం వూరికే బుర్రపాడుచేసుకోడం ఎందుకు? మామూలేగా! అలా కాస్సేపు ఏ టాంక్ బండ్‌కో పోయివద్దాం. వదండి అంటూ లేచి, డ్రైవరు కోసం కాలింగ్ బెల్ నొక్కింది శాంతమ్మ.

## ఆసన్న సమయం

పులుసులోకి బెండకాయ
అలుసు అయిపోయిన రోజులివి
ఇంకా కాలుతున్న నిప్పునే
ముట్టుకోబోతారేం?
స్వతంత్ర భారతమింకా
చలువలు పరుచుకోలేదు
"పరాతత్వ పాలకులారా!
మూటాముల్లె సర్దండి"...
అని ఎలుగెత్తాల్సిన తరుణం
ఆసన్నమయ్యింది
మన పౌరవ్యవస్థకి ఆత్మపరిశీలన
కలగాల్సిన సమయమిది !

– భోజంకి వెంకటరవి

"సెల్లార్‌లో వుంటున్న డ్రైవరు పైకి వచ్చి, పోర్టికో లోంచి కారుతీసి, గేటుముందు పెట్టాడు. తాళం... తీసుకుని, మిగిలిన అన్ని గదులకీ, తాళాలువేసి, కారులో కూర్చున్నారిద్దరు....

\- \- \-

ఈ రోజుల్లో రకరకాల అమెరికా కథలు వస్తున్నాయ్. అంటే, వృద్ధులైన తల్లిదండ్రుల్ని ఒంటరిగా వదిలేసి, వలస వెళ్ళిపోయిన కొడుకులు, అమెరికా మోజులో తల్లిదండ్రుల్ని పూర్తిగా మర్చిపోయి వినోదంగా బ్రతికేస్తున్న పిల్లలు, అదీ కాకపోతే అమెరికాకి తమతోపాటుగా తీసుకుపోయి అక్కడ వృద్ధాశ్రమాల్లో పడేసేవారు కొందరు. ఇలా ఏది ఏమైతేనేం? కన్నపిల్లలకి, కడవయస్సులో దూరమై "స్వాతి వానకు ముత్యపుచిప్పలా" పిల్లల కోసం కళ్ళు కాయలు కాసి, గుండెలవిసిపోయి, ప్రేమానురాగాల్ని చంపుకో లేక, విలవిల్లాడుతున్న తల్లి దండ్రులు, ముఖ్యంగా, మన ఇండియా నిండుగా వున్నారంటే, ఆశ్చర్య పడవలసిందేమిలేదు. ఇదంతా డాలర్ల మోజు, విదేశ వ్యామోహం. మాతృ భాషనీ, మాతృ మూర్తినీ విడచి, నేల విడిచిన సాము.

అయితే ఇప్పుడు, మన చిలకా గోరింకలు, అటువంటివారందరికీ... విరుద్ధం. వీరి కొడుకు లిద్దరు, పైకోవకి చెందని ప్రత్యేకమైన సాధారణంలో అసాధారణ వ్యక్తులు.

ఎందుకంటే? అసలు, మన చిలకా గోరింక లకి... అదే (శాంతావర్మ లకి) ముచ్చటగా ముగ్గురు పిల్లలు. ఒక అమ్మాయి, ఇద్దరబ్బాయిలు. ఏదో వున్నంతలో వున్నతంగా అమ్మానాన్నల ప్రేమానురాగాలతో ఆప్యాయంగా

పెరిగారు ముగ్గురు పిల్లలు. సకాలంలో, మంచి చదువులు పూర్తిచేసుకుని, చక్కని ఉద్యోగాలు, సంపాదించుకున్నారు. సాంప్రదాయంగా, అమ్మాయిని, అత్తింటికి పంపి, కోడళ్ళని తమ ఇంటికి తెచ్చుకున్నాక, మొదలైంది అసలు రాజకీయం. ఒకరిద్దరు, కోడళ్ళు (తోటికోడళ్ళు)... చేరి... అంతవరకు మంచి పెద్ద ఉద్యోగంలో వున్న అత్తగార్ని "ఈ ముసల్ది బయటికి పోవడం, (షోగ్గా తయారై) మనం ఇంట్లో కూరుకుపోవడం... ఇదేం బాగోలేదు. మనకేం ఖర్మ? మనం కూడా ఏదైనా ఉద్యోగం చెయ్యాలి. లేదా అత్త ఉద్యోగం మానెయ్యాలి. అంతే. ఆడది, అందునా ఒకరికిద్దరు, తల్చుకుంటే, తాతపెళ్ళి....కాదు.. గదా. అత్తరోగం కుదర్చక ఏమౌతుంది?.. అంతే, భర్తలకి, ఏంచిట్కా వేసారో... మొత్తంమ్మీద, వాళ్ళకి కొత్తగా ఉద్యోగం రాదుగనుక, అత్త వాలంటరీ తీసుకుని.... ఇంట్లో కూర్చుంది. ఇంకేముంది? వారి ధ్యేయం నెరవేరింది. హడావుడి పనికి అలవాటైన శాంతమ్మ, బాధపడుతూనే, కొడుకుల మనస్సునొప్పించటం ఇష్టం లేక, అతి కష్టంమ్మీద రాజీపడి ఇంటెడు పనీ చేసుకుంటూ.... ఉద్యోగ బాధని మర్చిపోవ దానికి అలవాటుపడింది. కాలగమనంలో, ముగ్గురికీ, ముగ్గురు (మనవలు) పుట్టుకొచ్చారు. సరే ఇదీ బాగానే వుంది. మనవల్తో కాలక్షేపం, అని సమర్థించుకుంది. "రిటైర్‌మెంటు ఎప్పుడైనా తప్పదుగదా అని" జీవితంలో, ఎన్నో రాజీపడుతూ వచ్చిన శాంతమ్మకి, ఇవన్నీ మామూలే. అయితే కోడళ్ళ మనసు అంతటితో శాంతించలేదు. చీటికీ మాటికీ, చెప్పా పెట్టకుండా, ఇష్టం వచ్చినప్పుడు, పుట్టిళ్ళకి పోతుండటం, సినిమాలకీ, షికార్లకీ సరేసరి. హద్దు అదుపు లేకుండా డబ్బు ఖర్చు చేయడం" చూస్తూనే శాంతావర్మలు, మిన్నకుండి పోయారు. "ఏమైనా అంటే కొడుకులు బాధపడతారేమో?" అని.... అయితే వీటన్నిటికన్న ముఖ్యంగా వారిద్దర్నీ బాధించేదేమిటంటే..... అంతవరకు "అమ్మా... అమ్మా... అదిలాచేద్దాం.. దీనికంత ఖర్చు పెడదాం.." అంటూ ప్రతీది ఎంతో ఆప్యాయంగా , ఒక్క మాట మీద కలిసి చేసినవాళ్ళు అమాంతంగా, పెళ్ళాల కొంగు తగిలే సరికి, ఎందుకిలా మారి పోయారో అర్థంకాలేదు. పెళ్ళాలని, ఇద్దరూ వెనకేసుకురావడం, ప్రతి చిన్నదానికీ అమ్మని నిందించడం, లేదా నాన్నపైన నేరారోపణ... ఎందుకు? ఎందుకిలా చేస్తున్నారు? కనిపిస్తున్న నిజాన్ని ఎదురుగా చూస్తూ కూడా భార్యల్ని వెనకేసుకురావడం అన్నదమ్ము లిద్దరు కూడబలుక్కున్నట్లు... చేయడంతో నరకం, రానురాను క్షణ క్షణం ఘోరంగా తయారైంది.

ఈ ఉమ్మడి కుటుంబంలోంచి, ఎవరికివారు, విచ్చలవిడిగా, తప్పుకుపోవాలని, కోడళ్ళు వేసిన ప్లాను, చాలా ఆలస్యంగా తెలిసింది.

డాలర్ల మోజో, విదేశీ వ్యామోహమో, స్వేచ్ఛా విహంగాల్లా, ఎగిరిపోవాలన్న ఆకాంక్షో, ఈ ముసలి అత్తమామల పీడ వదుల్చుకోవాలన్న కోరికో, మొత్తం మీద, వారిని అదృష్టం వరించింది. పూజలు ఫలించాయి. చేసిన ప్రయత్నాలు సఫలం కావడంతో అన్నదమ్ములిద్దరు, ఒకరి తర్వాత ఒకరు...భార్యా పిల్లలతో సహా, వెళ్ళిపోయారు. పెద్దవాడు రాముకి, నాలుగేళ్ళ కొడుకు, చిన్నవాడు మధుకి మూడేళ్ళ కూతురు. వారిద్దరికి నాన్నమ్మంటే ప్రాణం. నాన్నమ్మకి, మనవలు పక్కలో లేకపోతే ఎంతో బెంగ. అలాంటిది, మనవలు, తన కొడుకులు, అలా దూరంగా వెళ్ళిపోతే... ఆ పేదగుండె తట్టుకోలేక తల్లడిల్లి, సొమ్మసిల్లింది. రానురాను కాలచక్రంలో అన్నీ అలవాటు చేసుకున్నారు. శాంతావర్మలు. అప్పుడప్పుడు అమ్మాయి అల్లుడు, మనవడు వచ్చి


**స్వీకరణలు**

**నాయుడుబావ పాటలు**

**(గేయాల సంపుటి)**

రచయిత : శ్రీ సాధనాల వెంకటస్వామినాయుడు

ప్రతులకు : 6-3-87, బ్యాంక్ కాలనీ, ఖమ్మం - 507 002.

వెల : రూ. 12/-

వెడుతుంటే వాళ్ళ ధ్యాసలో కొంత ఉపశమించారు. ఇప్పుడు కోడళ్ళు అత్తమామల పీడ వదిలించుకున్న స్వేచ్ఛా విహంగాలు. అందుకేనేమో వెళ్ళిన కొత్తలో ఫోన్లు చాలా అరుదుగా వచ్చేయి. "ఇ-మెయిల్' కి జవాబు కూడా వుండేది కాదు. రెండుమూడేళ్ళు గడిచేసరికి అమెరికా మోజు తగ్గిందో? భార్యల బండారం, నయవంచన బయట పడిందో, తెలీదు గానీ కొడుకులకి తల్లిదండ్రుల మీద పాతప్రేమ పుట్టుకొచ్చింది? అమ్మ ప్రేమ గుర్తొచ్చిందో? తల్లిని మరిపించాలన్న కోడళ్ళ కుట్ర, వికటించిందో, తెలీదు గానీ వెళ్ళిన నాలుగేళ్ళ తర్వాత పెద్దవాడు రాము ఇండియాకి వచ్చాడు.

ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు.. వారి ఆనందాన్ని చూసిన రాము కళ్ళు చెమర్చాయ్. తాము పోగొట్టుకున్న ప్రేమానురాగాలు గుర్తొచ్చాయ్. వయసు పైబడిన తల్లిదండ్రులు, తామంతా పుట్టిపెరిగిన పాత ఇల్లు, రంగులు వెలిసిపోయిన తలుపులు, గోడలు, మీ అమ్మా నాన్నలకి, తోడుగా వున్నామన్నట్లు పెరట్లో కొబ్బరి, మామిడి లాంటి అలనాటి పాత చెట్లు, దుమ్ము, ధూళి... (అమెరికా) పోల్చుకుంటే... అతగాడి గుండె ద్రవించింది..." అమ్మానాన్న... ఇలా .. అనాధల్లా, ఒంటరిగా...? బాధగా... గుండెలు పిండినట్లైంది. తనురాగానే రెక్కలు కట్టుకుని ప్రేమగా "అన్నయ్యా" అంటూ వచ్చి కంటతడిపెట్టిన చెల్లెలు, దాని కొడుకు "మావయ్యా" అంటూ పిలుస్తూ, ఒడిచేరిన పులకింత, అభిమానంగా, బావగారి పలకరింపు... ఇవి... ఇవన్నీ... అమెరికా లో ఎక్కడున్నాయ్? అక్కడ అన్నదమ్ములిద్దరు, కలిసే వున్నా...ఎంత సేపూ ఈ ఆడాళ్ళ దెప్పుడు మాటలు, నిర్లక్ష్యపు విమర్శ... అవన్నీ తల్చుకుంటే... కలగా పులగంగా కలవరపెట్టాయ్.

తనని తాను తెలుసుకున్నాడు. తమ్ముడూ, తను కల్సి చేసిన పొరబాటు గ్రహించుకున్నాడు. స్వతహాగా వున్న అనుబంధం అమ్మా, నాన్న, చెల్లి, తమ్ముడు, ఇలా ఇది ఒక్కనాటితో తెగిపోయే బంధంకాదు. మధ్యలోపచ్చిన భార్య చెప్పుడు మాటలకి తల వొగ్గాడు. ఏది ఏమైతేనేం? మధ్యలో వాళ్ళ బుద్ధులు మధ్యలోనే వదిలెయ్యాలి స్థిరంగా అనుకున్నాడు. అంతవరకు భార్య బుర్రనిండా కుక్కి చెప్పిన మాటలన్నీ ఒక్కసారిగా తల విదిలించాడు. అంతే... అన్నదమ్ములిద్దరు బాగా సంపాదించటంలో "అవును మన అమ్మా, నాన్నలకి మాత్రం లోటెందుకు? అనుకున్నాడు. అదే తమ్ముడితో ఫోనులోను, మెయిల్ లోను.. చెప్పాడు. అందుకే....అన్నీ గ్రహించిన తమ్ముడు 'మధు' అన్నగారి మాటకి, శిరసా వహించాడు. ఇంకేముంది?....అమ్మా, నాన్నలపై ప్రేమ పొంగింది.

"మనం వుండని కాడికి, ఇండియాలో ఏమి ఖర్చుపెట్టకండి!" అని భార్య మరీమరీ చెప్పిన మాటలు, విమానం మోతలో కలిపేసాడు. తనెలాగో రెండు, మూడు నెలలు వుండదల్చుకున్నాడు. అంచేత, పేపర్లో ప్రకటన చేయించి, నాలుగు చోట్ల తిరిగి, కోట్లు ఖర్చు చేసి ఇంద్ర భవనం కొన్నాడు. దుమ్ము, ధూళి వున్న పాత ఇంటిని కాస్త రిపేరు చేయించి అద్దెకిచ్చేసాడు. "మీరు ఈ వయసులో హాయిగా వుండాలి. నాలుగు చేతులా డాలర్లు, సంపాదించే ఇద్దరు కొడుకులుండగా, మీకేం లోటు? అంటూ, ఆ ఇంద్రభవనంలో తల్లిదండ్రుల్ని వుంచాడు. ఆ ఇంటికి తగినట్లు లక్షలు ఖర్చుచేసి, ఇంటినిండా కొత్తవి, ఆధునికంగా...

## కొమర్రాజు వేంకట లక్ష్మణరావు

గ్రంథాలయోద్యమ నిర్మాత, విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని స్థాపించి అనేక వైజ్ఞానిక శాస్త్ర గ్రంథాలను ప్రచురించిన శ్రీ కొమర్రాజు వేంకట లక్ష్మణరావు గారు 18 మార్చి, 1876 కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలులో జన్మించారు.

1901 లో తెలంగాణాలో భాషా సాహిత్య వికాసం కోసం "శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం" ఏర్పాటు చేసి కృషి చేశారు. "ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము" రెండు సంపుటాలు వీరి సంపాదకత్వంలోనే వెలువడ్డాయి. సంస్కృతాంధ్ర, ఆంగ్ల భాషలతోపాటు హిందీ, గుజరాతీ, మరాఠీ మొదలైన భాషలలో పండితులు.

అదే, గదిగదికీ, ఎ.సి.లు గీజర్లు, ఫోన్లు, టి.వి.లు, సి.డి.లు, ఓవెన్లు, ఇలా ఒకటేమిటి... అక్కడ వారి కున్న సుఖాలన్నీ ఇక్కడ వీళ్ళకి వుండాలన్న కోరికతో కొత్తకారు... డిష్ వాషర్ దగ్గర్నుంచి, ఒకటేమిటి? ఆ ఇంటికి తగినట్లుగా, అద్దాల మేడ! ఇంద్ర భవనమా? అన్నట్లు అమర్చాడు.... బ్యాంక్‌లో నిండుగా డబ్బు... అమ్మకి ఒంటినిండా నగలు, నాన్నకి ఉంగరాలు, బ్రేస్‌లెట్లు, వాచీలు... గొలుసులు... ఇలా అమాంతంగా, ఓ పెద్ద మలుపు... "అక్కడ దేశంగాని దేశంలో... ఎక్కువ ఆస్థులు పెంచకూడదమ్మ. స్థిరాస్థులుండటం, ఇక్కడే మంచిది.....

## అంతర్జాతీయ టెలీ కమ్యూనికేషన్ల దినోత్సవం

17 మే, 1865 న పారిస్‌లో మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ యూనియన్ ఒప్పందాన్ని ఆమోదించారు. మార్చి 10, 1876 చరిత్రలో ఒక మైలురాయి. ఈ రోజున అలెగ్జాండర్ గ్రాహెం బెల్ తాను రూపొందించిన టెలిఫోన్ ద్వారా మాట్లాడాడు. ఆయన మాట్లాడిన మొదటి మాటలు **"కమ్ హియర్ వాట్సన్, ఐ వాంట్ యు!"** యూరోపియన్ కమీషన్ అంచనాల ప్రకారం మానవ ఉపాధి అవకాశాలలో 60% వరకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో టెలిఫోన్ల రంగంపై ఆధారపడి ఉంది.

అయినా అక్కడకూడా, స్వంతంగా ఇల్లు కొన్నాం. అందరం వచ్చినప్పుడు, ఇక్కడ కూడా హాయిగా, వుండచ్చు. మీరిద్దరూ... అన్నీ జాగ్రత్తగా చూసుకుంటూ.... హాయిగా, ఆనందంగా వుండండి. మేంవచ్చి వెడుతూ వుంటాం! అంటూ ఆప్యాయంగా వారి మధ్య ఆనందంగా గడిపాడు. ఇదివరకులా కాకుండా, నేను వెళ్ళాక, రోజూ మెయిలు ఇస్తాం. రెండు రోజులకో ఫోను చేసి, అందరూ మాట్లాడ తాం. మీరింక ఏ దిగులూ పెట్టుకోకండి. ఇకనుంచి తమ్ముడు, నేను ఒకరి తర్వాత ఒకరు నాలుగు నెలలు వుండేలా వచ్చి వెడుతూ వుంటాం. మొదట్లో కొంత ఇబ్బంది పడినా, ఇప్పుడు రానురాను బాగా సంపాదించాం. మనకాలోటు లేదు. మీరిక్కడి ఈ ఆస్థులు చూసుకుంటూ, జాగ్రత్తగా వుండండి అని నచ్చచెప్పి తల్లిదండ్రి, చెల్లి, బావ, "మావయ్య" అంటూ ముద్దుగా పిలిచే పసివాడు. వీరి ప్రేమాను రాగాల మధ్యనుంచి, తప్పనిసరిగా (రిటర్న్ టికెట్ కొనుక్కోవడం వల్ల) తిరిగి అమెరికా పయన మయ్యాడు. ఇప్పుడు తనకి ఎంతో ఆనందంగా వుంది. ఎక్కణ్ణుంచో నిన్నగాక మొన్న వచ్చిన భార్య అందించే ప్రేమలో.. కృత్రిమత్వం, డబ్బుగోల, స్వార్థం.... తన తల్లిదండ్రుల్ని తన వాళ్ళని అందలం ఎక్కిం చాలన్న తాపత్రయం, కుట్ర... కనిపించాయే తప్ప, ఇలాంటి సహజ మైన ప్రేమ లభించలేదు. కాని, తప్పదు కదా కట్టు కున్నాక చివరివరకు తోడు నీడగా, అది ఒక బంధం... ఏది ఏమైనా ఈ నాలుగేళ్ళుగా పోగొట్టుకొన్న దేదో ఇప్పుడు కళ్ళు తెరిపించినట్లైంది. అందుకే కన్న తల్లి వున్న వూరు అన్నట్టు... ఆ ప్రేమ వేరు. దేనికీ పోలిక కాదు. తను ఇప్పుడైనా మంచిపనిచేసాడు. మనలాగే ఇక్కడ తన వాళ్ళుకూడా ఆనందంగా సుఖంగా వుండేలా చేసాడు. వీలైనప్పుడు, అమ్మనీ నాన్ననీ కూడా అమెరికా తీసుకెళ్ళి ఆ దేశాన్ని చూపించాలి. అందుకే, చెల్లికీ బావగారికీ, వారితోపాటు తల్లి దండ్రులకీ పాస్‌పోర్టులు కూడా తీసి వుంచాడు. పైగా తనిప్పుడు 'గ్రీన్‌కార్డ్ హోల్డర్'... త్వరలో తమ్ముడు మధుకి కూడా గ్రీన్ కార్డ్ రాబోతోంది. అంచేత అందరికీ న్యాయం చేయగలిగాడు, ఇంటికి పెద్దకొడుకుగా. అన్న ఆనందం గుండెలనిండా నింపుకొని, కన్నీటి పొరల మధ్య వారి వీడ్కోలు అందుకుని... అనుబంధాలకి దూరంగా, బలవం తాన... మరలిమరలి తరలిపోయాడు.

విమానంలో వున్నంతసేపు, ఇవే ఆలోచన్లు. అక్కడ న్యూయార్క్ చేరగానే తమ్ముడు, మరదలు, పిల్ల, తన భార్య, కొడుకు... అందరూ ఎయిర్‌పోర్ట్‌లో కనబడేసరికి... అదొక ఆనందం. ఇన్నాళ్ళ ఎడ బాటు తర్వాత, "నాన్న" అంటూ కౌగలించుకున్న పుత్ర పరిష్వంగ సుఖం... 'పెదనాన్న' అంటూ దరి చేరిన చిన్నారి ఆలింగనం. తమ్ముడి ఆప్యాయత,

ఎంతైనా, భార్య భార్యే కదా! ఇక మరదలి అభిమానం.. అన్నీ కలిపి, ఇండియాను మరిపించాయ్.

- - -

**త**ల్లి మరీమరీ చెప్పడంతో, వెంటనే క్షేమంగా చేరినట్లు ఫోనుచేసి తర్వాత తీరిగ్గా మెయిలు ఇచ్చాడు.

కొడుకు, క్షేమంగా చేరినందుకు... ఫోను, ఇ-మెయిల్... చూసుకుని, తృప్తిగా నిట్టూర్చారు. శాంతావర్మ దంపతులు. అసలు వారిద్దరికీ ఈ మార్పు, కలా? నిజమా? అన్న భ్రాంతినుంచి, ఇంకా పూర్తిగా బయటపడలేదు. అయినవాళ్ళందరికీ అసూయకలిగింది. చుట్టుపక్కల వాళ్ళందరికీ (పాత ఇంటి) ఎంత మంచి కొడుకులో? నిజంగా ఎంత అదృష్టవంతులు! ముఖ్యంగా ఈ వయస్సులో, కాలు కదపక్కర్లేకుండా, అమెరికాని మించిన సుఖాలు, ఇంట్లోనే అమర్చి, తల్లి దండ్రుల్ని ఎంత సుఖపెడుతున్నారో? కొడుకులంటే అలా వుండాలి. మనకీ వున్నారు. 'ఒఖడికీ మంచి, సరిఅయిన ఉద్యోగం లేదు. ఉన్నా వాడి పెళ్ళాన్ని పిల్లల్ని పోషించు కోవడమే సరిపోతుంది'. అన్న తమ పిల్లల పట్ల నిరసన భావం... వాళ్ళకి లభించిన అదృష్టానికి అసూయ... కలిపి, దెప్పిపొడుపులు. ఇక అయిన వాళ్ళందరు, ఆరాలు తీసి తీసి... వాళ్ళ మనసులో కుట్ర వెళ్ళగక్కడం.... అందుకే... శాంతావర్మలు, చాలా మందితో ... రిలేషను తగ్గించేసి, ఫోన్లుతోనే సరి పెట్టేసి, వదిలించుకుంటున్నారు. వీలయినంత వరకు అందరికీ దూరంగా, ఎడ్రసు చెప్పకుండా గడిపేస్తున్నారు. (సెల్‌ఫోనులో)..... దిష్టి తగులు తుందన్న భయం.

ఇప్పుడు ఈ కొత్త ఇంట్లో... ఇల్లు కాదు, ఇంద్ర భవనం (ఎలా వుంటుందో ఎవరికీ తెలీదు. కానీ, ఇలా వుండచ్చు) రాజయోగం. చుట్టుపక్కల అందరూ, ఇంచుమించు, అంతడబ్బున్న వాళ్ళే అయినా, వీరిద్దరినీ చూస్తే వాళ్ళకి భలే ముచ్చటగా వుంటుంది. ఉదయాన్నే ఆరుగంటలకి, కాఫీ గ్లాసుల్తో ఎదురెదురుగా పేపరు చూసుకుంటూ బాల్కనీలో కనబడతారు. సాయంత్రం చల్లగాలికి మళ్ళీ అదే దృశ్యం. ఒకోసారి అలా షికారు.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తారు. ప్రేమగా, అభిమానంగా కలుపుకోలుగా వుంటారు. అందుకే వారిద్దరినీ, చిలకా గోరింకా అంటారు. అయితే అంత వరకు బాగానే వుంది.. నిజంగానే శాంతావర్మలు కూడా... ఉక్కిరిబిక్కిరైన ఆనందం నుంచి తేరుకుని, "ఈ వయసులో మనకింత రాజభోగం... పాపం.. పిచ్చి సన్నాసులు.. మనకెందుకింత రాజసం? ఇవన్నీ అమర్చి అందలం ఎక్కించటం? వాళ్ళు సుఖంగా వుంటే, మన కదే ఆనందం కదా? అనుకొని, సమర్థించుకుంటూ ఓ పద్ధతిగా అలవాటు పడి, ఇంటినీ, అందులోని వస్తువుల్ని అతి జాగ్రత్త, మహాజాగ్రత్తగా వేయి కళ్ళతో కాపాడుతుంటారు. అన్నమాట ప్రకారం, పిల్లల్నించి, రోజూ మెయిల్, రెండురోజులకో ఫోను వస్తోంది. ప్రతిరోజు, పిల్లలు తమతోనే వున్నంత ఆనందం, అనుభూతి. కానీ... ఇండియాలో ఇవన్నీ అమర్చి, అమెరికా వెళ్ళిన రాముని, అందుకు వప్పుకున్న తమ్ముడు మధుని వారి భార్యలు అంతా విన్నాక, నిందించారు. ఇన్నీ చెప్పి పంపితే, ఆస్తులు అక్కడ మిగల్బద్దంటే, వినకుండా మీ ఇష్టం వచ్చినట్లు చేసారు. సరే చేసారు బాగానే వుంది. మా తల్లిదండ్రుల్ని కూడా ఆ ఇంట్లో వుంచాలి. లేదా మా పుట్టింటి వారికి, స్వంతంగా ఇళ్ళు లేవు గనుక (అద్దె కొంపల్లో దేకుతున్నారు) మీ అమ్మా

> **'జిడ్డు కృష్ణమూర్తి'**
>
> ప్రఖ్యాత తత్వవేత్త, పదవులు, అధికారాలు, తన ఆలోచనా స్వేచ్ఛకు, సత్యాన్వేషణకు గుది బండలుగా ఉన్నాయని మొత్తం ఆస్తులను దివ్య జ్ఞాన సమాజానికి వ్రాసిన ఈ స్వేచ్ఛా జీవి జిడ్డు కృష్ణమూర్తి. మే 11, 1895న చిత్తూరు జిల్లాలో జన్మించారు.
>
> తనను తాను తెలుసుకోవడమే జ్ఞానమని. నిరంతర సత్యాన్వేషణ వలన జ్ఞానం లభిస్తుందని ఈ సత్యాన్ని ఎవరికి వారు సాధనద్వారా గ్రహించుకోవాలని, దానికి మనసుకు స్వేచ్ఛ ఉండాలని మనస్సుకు ఆలోచించే శక్తి, దాన్ని వినియోగించే నైపుణ్యత ఉన్నవాడే జ్ఞాని అని చెప్పేదే ఈయన సిద్ధాంతం.

నాన్నకి, వున్న స్వంత ఇల్లు చాలు గనుక.. వాళ్ళని పాత ఇంట్లోనే వుంచి, మా పుట్టింటివారిని కొత్త ఇంట్లో ఉంచాలి. ఇదీ వారి వాదన. తోటి కోడళ్ళిద్దరూ కలిసి, వేసిన పాచిక. అంతే ఇక దాంతో ప్రతిరోజూ.... (అమెరికాలో) ఇంట్లో రభస మొదలైంది. ఆడాళ్ళు తల్చు కుంటే రాజ్యాలు కూలగొట్ట గలరు. పాపం! అన్నదమ్ము లిద్దరూ గెలవలేక, "సంపా దనమాది మా ఇష్టం" అని ఎదురు తిరగలేక, తిరిగినా, గెలవలేక... ఆ రభసలన్నీ... ఇండియా మెయిల్లో ... స్పీడ్‌గా... వచ్చేస్తుంటాయ్. అదీ ఒకోరోజు, ఒకోలాగ ఉదాహరణకి.... కావల్సిన డబ్బు "డ్రా" .. చేసుకుని, బిల్లులు అవీ కట్టుకుంటూ, హాయిగా తిని కూచో మంటే మీకేం రోగం? అంతపెద్ద మేడలో... ఎంత హాయిగా ఉండచ్చు, అంటూ ఒకోసారి... "వాళ్ళనీ, వీళ్ళనీ, అడ్డమైన వాళ్ళందర్ని చేర్చి మేపకండి. మీ కోసమే కొన్నది. అదంతా మీరిద్దరు ఆనందంగా వుండటానికే. మేం అప్పుడప్పుడు వచ్చినా, హాయిగా అందరం ఆనందంగా గడపడానికీ, అంతే. తిని కూచోమంటే మీకేమిటి కష్టం? అలా వేలకువేలు డ్రాచేసి ఖర్చుబెడితే ఎలా? ఇక్కడేమైనా డాలర్లు చెట్లకి కాస్తున్నాయా? అంటూ మరోసారి (ఎకౌంట్ ఆన్ లైన్లో చూస్తూ)...

"మరి ఇంత పెద్ద ఇంటికి, అన్నీ కరంటు సామాన్లైనప్పుడు బిల్లులు బాగానే వస్తాయి కదా. మేం అదనంగా వాడిందేమి లేదు నాన్నా!" అని ఎంత చెప్పినా ఏదో ఒక మెలిక పేచీతో వితండ వాదన.

అంటే... ఏదో ఒకటి తిట్టించి, రోషం తెప్పించి ఈ ముసలాళ్ళిద్దర్నీ, ఆ ఇంట్లోంచి వెళ్ళగొట్టేలా చేసి, తమ పుట్టింటి వారిని చేర్చాలన్న కోడళ్ళ ప్లాను, ఇలా రూపాంతరం చెందు తుందని మన చిలకా గోరింకలకి తెల్సినా, అవి కొడుకు ద్వారా ఆ రూపంలో చదవటానికీ, వినడానికీ బాధగా వుంటుంది. అటు వాళ్ళకీ ఇటు మనకీ, మధ్య మనకొడుకులు నలిగి పోతున్నారన్న వ్యధని తట్టుకోలేకపోతున్నారు. పోనీ, ఏదో రకంగా పాత ఇంటికే వెళ్ళిపోదాం. మనకెందుకీ సుఖాలన్నీ అనుకుంటే అటు, అదీ చెయ్యనివ్వరు. ఇలా మనశ్శాంతి లేకుండా మరీ బాధపెట్టేస్తున్నారు. ఓ అడుగు అటు ముందు కేసినా తప్పే... ఇటు వెనుకంజ వేసినా తప్పే.. ఈ మధ్య కొద్దిరోజులుగా మరీ.. ఇదే ధోరణి కింద నడుస్తోంది. జుమ్మర్ల వెలుగులో వెలిసిపోయిన జుట్టుతోపాటు, వెలవెల మంటున్న మమతల్ని కూడ దీసుకుని, మన పిల్లల కోసం మనం రాజీ పడక తప్పదు. అనుకుంటూ ఆ ఇంద్రభవనంలో, బంగారు పంజరంలో, ఆ అద్దాల మేడలో ఒదిగివున్న ఆ చిలకా గోరింకా, (చూసే వారికి మాత్రం చూడ ముచ్చటగా) ఎంత సుఖపడుతున్నారు? ఇలాంటి పిల్లలు ఇంకా వుంటారా? ఇలాంటి, చిలకా గోరింకలు ఇంకా వున్నాయా? మీరే చెప్పండి? కేవలం ఆడ గూర్ఖా... మగ గూర్ఖాలాగ... కాపలా కదూ? ★

## గోరా శాస్త్రి

1946 సం॥లో స్థాపించిన స్వతంత్ర ఆంగ్ల పత్రికకు ఉపసంపాదకులుగా, 1948 లో స్వతంత్ర తెలుగువార పత్రికకు సంపాదకులైన గోరా శాస్త్రి ఒరిస్సాలో జన్మించాడు.

'వినాయకుని వీణ' లాంటి అనేక కాలమ్ రచనలతో పాటుగా వీరు వ్రాసిన 'ఆశ ఖరీదు అణా', 'ఆనంద నిలయం', 'దూర తీరాలు' మొదలైన నాటికలు విమర్శకుల ప్రశంసలు పొందాయి. మే 1, 1982 న మరణించిన గోరా శాస్త్రి పూర్తిపేరు

**"గోవిందుని రామశాస్త్రి".**

## గుడిపాటి వెంకటచలం

స్త్రీల గురించి, వారి స్వేచ్ఛ గురించి మనం ఎప్పుడు మాట్లాడుకున్నా కాలంతో సంబంధం లేకుండా గుర్తుకువచ్చే రచయిత చలం. మార్చి 18, 1894 న జన్మించారు. మైదానం, అరుణ, స్త్రీ మొదలైన నవలలు, ప్రేమలేఖలు, మ్యూజింగ్స్ లాంటి పుస్తకాలు ఈయన ప్రసిద్ధ రచనలు. రవీంద్రుని గీతాంజలికి ఈయన అనువాదం గొప్ప ప్రశంసలందుకుంది.